# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ: 21-03-2025 సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- ❖ ఆరోగ్య సంరక్షణ, వైద్య విద్య, పరిశోధనలలో AIIMS ప్రపంచ ఖ్యాతిని సంపాదించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.
- ❖ భారతదేశం 100 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తిని అధిగమించడం స్వావలంబన భారత్ నిబద్ధతను సూచిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
- ❖ ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో దేశంలో ఉగ్రవాదం తగ్గముఖం పట్టిందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు.
- ❖ ప్రధానమంత్రి నరేంద్రమోదీ "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 120వ సంచిక ఈనెల 30న ప్రసారంకానుంది.

=====================

ఆరోగ్య సంరక్షణ, వైద్య విద్య, పరిశోధనలలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (AIIMS) ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతిని సంపాదించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఈరోజు న్యూఢిల్లీలోని AIIMS 49వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ప్రసంగించారు. చికిత్స కోసం వచ్చే లక్షలాది మంది రోగులకు AIIMS ఒక ఆశాకిరణం అని అన్నారు. 69 సంవత్సరాల ఉనికిలో, విలువలు, నిబద్ధత కారణంగా AIIMS బ్రాండ్ గా నిలిచిందన్నారు. ఎయిమ్స్ అత్యుత్తమ వైద్య నిపుణులను తయారు చేసిందని, పూర్వ విద్యార్థులు సైతం భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా వివిధ అగ్రశ్రేణి ఆసుపత్రులు, వైద్య కళాశాలలకు నాయకత్వం వహిస్తున్నారని రాష్ట్రపతి పేర్కొంటూ...

(వాయిస్ 30 సెకన్లు)

=====================

భారతదేశం 100 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తిని అధిగమించడం ఒక అద్భుత విజయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇది ఇంధన భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబనలో దేశ నిబద్ధతను సూచిస్తుందని సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. ఈ ఘనత ఈ రంగంలో పనిచేస్తున్న వారందరి అంకితభావం, కృషిని ప్రతిబింబిస్తుందని ఆయన కొనియాడారు.

అంతకుముందు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ... అత్యాధునిక సాంకేతికతలు సమర్థవంతమైన పద్ధతులతో భారతదేశం ఉత్పత్తిని పెంచడమే కాకుండా స్థిరమైన, బాధ్యతాయుతమైన మైనింగ్‌ను నిర్ధారిస్తుందని స్పష్టం చేశారు. ఈ విజయం దేశంలో ఆర్థిక వృద్ధిని ప్రేరేపిస్తుందని, పౌరులకు ఉజ్వల భవిష్యత్తును నిర్ధారిస్తుందని ఆయన అన్నారు.

=====================

ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. రాజ్యసభలో హోంమంత్రిత్వ శాఖ పనితీరుపై జరిగిన చర్చకు అమిత్ షా సమాధానమిస్తూ... ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయని, ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని అన్నారు. గత 10 సంవత్సరాల్లో రాజకీయ సంకల్పం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా ప్రభుత్వం దేశ భద్రతను బలోపేతం చేసిందని అమిత్ షా పేర్కొంటూ...

(వాయిస్ 42 సెకన్లు)

=====================

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 120వ సంచిక ఈనెల 30వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది. మన్ కీ బాత్ కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు, సలహాలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈనెల 28వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

విరామం

=====================

"జల్ జీవన్ మిషన్" పథకం కింద ప్రభుత్వం ఇప్పటివరకు దేశంలోని 15.52 కోట్లకు పైగా గ్రామీణ కుటుంబాలకు కుళాయి నీటి సరఫరా అందించిందని కేంద్ర జల్ శక్తి మంత్రి సిఆర్ పాటిల్ తెలిపారు. లోకసభలో జల్ శక్తి మంత్రిత్వ శాఖ గ్రాంట్‌ల డిమాండ్లపై జరిగిన చర్చకు కేంద్రమంత్రి సమాధానమిస్తూ... 2019లో జల్ జీవన్ మిషన్ ప్రారంభించినప్పుడు కేవలం 3 కోట్ల గ్రామీణ కుటుంబాలకు మాత్రమే కుళాయి నీటి కనెక్షన్లు ఉన్నాయని అన్నారు. ఐదు లక్షల గ్రామాల నుండి 25 లక్షల మంది మహిళలకు ఫీల్డ్ టెస్ట్ కిట్‌లను ఉపయోగించి నీటి నమూనాలను పరీక్షించేందుకు శిక్షణ ఇచ్చామని అన్నారు. నివేదికల ప్రకారం దేశంలోని ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు సరఫరా చేస్తే సంవత్సరానికి సుమారు 1.36 లక్షల మంది పిల్లల మరణాలు నివారించగమని కేంద్రమంత్రి వివరిస్తూ...

(వాయిస్ 42 సెకన్లు)

=====================

కేంద్ర బడ్జెట్‌కు సంబంధించి 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను వివిధ మంత్రిత్వ శాఖల గ్రాంట్ల డిమాండ్లను లోకసభ ఈరోజు ఆమోదించింది. దీనిలో భాగంగా, రసాయనాలు, ఎరువులు, విద్యుత్, వాణిజ్యం, పరిశ్రమలు, గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాలు, సమాచార, ప్రసారాల మంత్రిత్వ శాఖల గ్రాంట్ల డిమాండ్లను ఆమోదించడానికి లోకసభ స్పీకర్ ఓం బిర్లా గిలెటిన్‌ను వర్తింపజేశారు. వివిధ మంత్రిత్వ శాఖల గ్రాంట్ల డిమాండ్లకు సంబంధించి

సభ్యులు ప్రతిపాదించిన కోత తీర్మానాలను సభ తిరస్కరించింది. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిపాదించిన వ్యయ బిల్లు 2025ను లోక్‌సభ ఆమోదించింది.

=====================

భారతదేశం క్షయ వ్యాధి రహిత దేశంగా మారడానికి వేగంగా అడుగులు వేస్తోందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈరోజు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ సమాధానమిస్తూ.. 2015తో పోలిస్తే 2023లో టిబి మరణాలు 21 శాతానికి పైగా తగ్గాయని అన్నారు. ప్రభుత్వ నిరంతర కృషితో టిబి చికిత్స పరిధిని 32 శాతానికి విస్తరించిందన్నారు. దేశంలో 33 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో గుర్తించబడిన 347 ప్రాధాన్యతా జిల్లాల్లో 100 రోజుల టిబి నిర్మూలన ప్రచారాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి వివరిస్తూ...

(వాయిస్ 32 సెకన్లు)

=====================

రానున్న 5 రోజుల్లో దేశంలో పలు రాష్ట్రాలలో వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాలలో ఈరోజు, రేపు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలో రాబోయే 5 రోజుల్లో ఈ పరిస్థితులు ఉంటాయని పేర్కొంది. అలాగే దక్షిణ భారతదేశంలో రానున్న 5 రోజుల్లో తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, లక్షద్వీప్, కోస్తా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. అలాగే రాబోయే 3 రోజుల్లో తూర్పు భారతదేశంలో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 3 నుండి 4 డిగ్రీల సెల్సియస్ తగ్గుతాయని పేర్కొంది.

=====================
=====================